TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 32 శుక్రవారం, ఫిబ్రవరి 27, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

## తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం

# రాజ్యమేలుతోంది



**ఖమ్మం జిల్లా, ఫిబ్రవరి 26 :** తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం రాజ్యమే లుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో తొలగించిన ఆక్రమణలను కేటీఆర్ పరిశీలించారు. బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. వచ్చే నెల16వ తేదీ నుంచి అసెంబ్లీ ప్రారంభమవుతుందని ఖమ్మం ప్రజల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావిస్తామని అన్నారు. మీ అందరికీ న్యాయం జరిగేవరకూ మీ పక్షాన ప్రభుత్వంపై పోరా డతామని చెప్పుకొచ్చారు.ఇళ్లు కట్టిస్తాం..తాము అధికారంలోకి రాగానే మీ అందరికీ ఇదే స్థలంలో ఇళ్లస్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టిస్తామని మాజీమంత్రి కేటీఆర్ భరోసా కల్పిం చారు. అందరూ ధైర్యంగా ఉండాలని అంటూ బాధితులకు కేటీఆర్ మాటి చ్చారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం వరకు ఎక్కడ చూసినా కూల్చివే తలేనని ఆరోపించారు. మీకు అది చేస్తం.. ఇది చేస్తం.. అది చేస్తమని.. మీ 900 కుటుంబాల్లో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తాడు. మీ ఐక్యంగా ఉంటేనే విజయం సాధిస్తరు.. లేదంటే వీళ్లు ఏం చేస్తరు. ఏ 100 మందితో వేలి ముద్రలు తీసుకొని మీకు అన్నేన్నో ఇస్తరు.. కేసీఆర్ 2000 డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించారు. వాటిలో కొన్ని మిగులున్నయట. ఆ ఇండ్లలో కొంతమందికిస్తమని చెప్పి వారిని లాక్కెళతారని కేటీఆర్ హెచ్చరించారు.ఓపీడీఆర్ వాళ్లు గతంలో ఎప్పుడో చేసిన పని. ఖమ్మంలో కూల్చివేసిన కాలనీ చూశానని.. ముగ్గురు మంత్రులకు 60 ఎకరాల మీద కన్నుబడిందని ఆక్షేపించారు. ముగ్గురు మంత్రులు కలిసికట్టుగా ఈ దుర్మార్గం చేశారని విమర్శి ంచారు.అన్యాయం చేయలేదు. కేసీఆర్ ప్రభు త్వంలో ఎవరికీ తాము అన్యాయం చేయలేదని మాజీమంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. అందరూ ధైర్యంగా ఉండాలని.. మీ అందరికీ అదే ప్రాం తంలో అక్కడే ఇళ్ల స్థలాలు ఇల్లు ఇస్తామని మాటిచ్చారు. ఇక్కడి వారం దరికీ అండగా నిలబడాలని తాను వచ్చానని చెప్పుకొచ్చారు. ఇళ్ల కూల్చి వేతపై కోర్టుకి కూడా వెళ్దామని.. మీకెవరికీ ఒక రూపాయి ఖర్చు లేకుం డా తమ లీగల్ టీం పోరాడుతుందని మాజీమంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు ఇంకెన్ని రోజులు కురుస్తాయి.



**హైదరాబాద్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో భిన్న వాతా వరణ పరిస్థితులు నెలకొన్నాయి.. దీంతో పాటు ఉపరితల ఆవర్తనం కొనసా గుతోంది.. దీంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి.. ఈ క్రమంలోనే.. వాతావ రణ శాఖ తెలుగు రాష్ట్రాల్లో వాతావరణ పరిస్థితులపై కీలక అప్డేట్ ఇచ్చింది. గురువారం తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముందని పేర్కొంది. అమ రావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. దక్షిణ అంతర కర్ణాటక దక్షిణ ప్రాంతాలు, పరిసర ప్రాంతాలలోని నిన్నటి ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో విస్తరించి కొనసాగుతోంది. దక్షిణ అంతర కర్ణాటక నుండి మరాఠ్వాడ మహారాష్ట్ర వరకు ఉన్న ద్రోణి ఈరోజు ఉత్తర అంతర కర్ణాటక మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో విస్తరించి కొనసాగుతోంది.

## తెలంగాణలో 45 మంది

# ఐఏఎస్‌ల బదిలీ




**హైదరాబాద్, ఫిబ్రవరి 26:** తెలంగాణలో భారీ స్థాయిలో ఐఏఎస్‌లు బదిలీ అయ్యారు. పరిపాలనా అవసరాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఒకేసారి 45 మంది ఐఏఎస్ అధికారులకు బదిలీలు, పోస్టింగ్‌లు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీల్లో కలెక్టర్ల స్థాయిలో పెద్దఎత్తున మార్పులు చోటుచేసుకున్నాయి. పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం జరిగింది. మహబూబాబాద్, మెదక్, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించారు. టీఎస్‌జీపీడీసీఎల్‌కు కొత్త సీఎండీ నియామకం జరిగింది.పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా సంజయ్ కుమార్‌ను నియమించారు. విపత్తు నిర్వహణ, రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా దాన కిషోర్‌కు బాధ్యతలు అప్పగించారు. ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా శ్రీధర్‌ను నియమించారు. ఎండోమెంట్స్ కమిషనర్‌గా హనుమంతరావుకు కొత్త బాధ్యతలు అప్పగించారు. ఫైనాన్స్ శాఖ సెక్రటరీగా గౌరవ్ ఉప్పల్‌ను నియమించారు. ఐటీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఎన్.శ్రీధర్‌కు బాధ్యతలు అప్పగించారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా చిత్రా మిశ్రాను నియమించారు. జీఏడీ ప్రిన్సిపల్ సెక్రటరీగా రాహుల్ బొజ్జాకు బాధ్యతలు అప్పగించారు. అలాగే, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా రాహుల్‌కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో రాజీ పడొద్దు

- విద్యాశాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష
- కోర్ అర్బన్ రీజియన్?లో ప్రభుత్వ స్కూల్స్?లో మౌలిక సదుపాయాల కల్పన పైన దృష్టి సారించాలని ఆదేశం
- సమగ్ర నివేదిక అందించిన రాష్ట్ర విద్యా కమిషన్






**హైదరాబాద్, ఫిబ్రవరి 26:** భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్?లో ఉన్న మౌలిక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో సైతం ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విద్యాశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. కోర్ అర్బన్ రీజియన్?లో ప్రభుత్వ స్కూల్స్?లో మౌలిక సదుపాయాల కల్పన పైన దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడొద్దని అన్నారు.అన్ని సౌకర్యాలు కల్పించాలి : ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో బ్రేక్ ఫాస్ట్ స్కీమ్?ను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు సీఎం సూచనలు చేశారు. బ్రేక్ ఫాస్ట్ స్కీమ్?లో తప్పని సరిగా పాలు ఉండేలా చూడాలని, ఆ పాలు విజయ డైరీ నుంచి సేకరించాలని అన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యత కోసం ఏఐ టెక్నాలజీ వినియోగించాలన్న సీఎం కోర్ అర్బన్ రీజియన్ మినహా మిగిలిన నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కో మండలంలో ఆరుట్ల స్కూల్ తరహాలో రవాణాతో సహా అన్ని సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ట్రాన్స్?పోర్ట్ కోసం ఎలక్ట్రికల్ బస్?ల ఏర్పాటుపైన అధ్యయనం చేయాలని సూచించారు. ప్రైవేట్ స్కూల్స్?లో నిబంధనలకు మించి ఫీజులు వసూలు చేస్తే అనుమతి రద్దుతో పాటు రికవరీ చేసేలా నిబంధన విధించాలని ఆదేశించారు. ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణకు సంబంధించి రికమండేషన్లని ప్రజాభిప్రాయం తెలిపారు.విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని నివేదిక : తెలంగాణ రాష్ట్ర విద్యావిధానం రాష్ట్ర విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, కమిషన్ సభ్యులు సీఎం రేవంత్ రెడ్డికి నివేదిక సమర్పించారు. అనంతరం ఆకునూరి మురళి మీడియాతో మాట్లాడుతూ 305 స్కూళ్లను సందర్శించామని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లతో 46 సమావేశాలు జరిపామని అన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ పెట్టాలని సిఫార్సు చేశామని, విద్యార్థులను దృష్టిలో పెట్టుకుని నివేదికను రూపొందించామని తెలిపారు.ప్రభుత్వం పాఠశాలల్లో బస్సు సౌకర్యం ఏర్పాటు : ప్రైవేటు స్కూళ్లలో ఫీజులపై కొన్ని సిఫార్సులు చేశామని, స్కూల్ డిస్ట్రిక్ ఉండాలని కొన్ని సిఫార్సులు చేశామని, ఒకటో తరగతి నుంచి మూడు భాషల విధానం ఉండాలని సిఫార్సు చేశామని ఆకునూరి మురళి అన్నారు. గతంలో ఆరుట్ల స్కూల్‌లో 600 మంది ఉండేవారని, ప్రస్తుతం ఆరుట్ల స్కూల్‌లో 1,600 మంది విద్యార్థులకు పెరిగారని గుర్తు చేశారు. ప్రతి మండలంలో రెండు ప్రభుత్వం బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని సీఎం చెప్పారని తెలిపారు.

## దేశవ్యాప్తంగా 37 రాజ్యసభ స్థానాలకు

# ఎన్నికల నోటిఫికేషన్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 26:** భారత ఎన్నికల సంఘం 15 రాష్ట్రాల్లోని మొత్తం 37 రాజ్యసభ స్థానాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఎన్నికల ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైంది. వివిధ రాష్ట్రాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సభ్యుల పదవీ కాలం ముగియనుండటంతో ఈ ఖాళీలను భర్తీ చేయనున్నారు.ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం కీలక తేదీలు ఇలా ఉన్నాయి:నామినేషన్ల ప్రారంభం: నేటి నుంచే అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయవచ్చు.చివరి తేదీ: నామినేషన్ల దాఖలుకు మార్చి 5 వరకు గడువు ఉంటుంది.పరిశీలన (: దాఖలైన నామినేషన్లను మార్చి 6న అధికారులు పరిశీలిస్తారు.ఉపసంహరణ: పోటీ నుంచి తప్పుకోవాలనుకునే అభ్యర్థులకు మార్చి 9 వరకు అవకాశం కల్పించారు.పోలింగ్, ఫలితాలు: ఒకవేళ అవసరమైతే (ఏకగ్రీవం కాని పక్షంలో) మార్చి 16న ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు.

# ప్రపంచానికి మేలుచేసే


## గొప్ప శక్తులుగా భారత్, ఇజ్రాయెల్



**న్యూ ఢిల్లీ :** ప్రపంచానికి మేలుచేసే గొప్ప శక్తులుగా భారత్, ఇజ్రాయెల్ వెలుగొందుతున్నాయని భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. చాలా విభాగాల్లో ఇరుదేశాలు బలంగా, కలిసికట్టుగా పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు. భారత్, ఇజ్రాయెల్‌ల ద్వైపాక్షిక భాగస్వామ్యం, సహకారం ఫలాలు యావత్ ప్రపంచానికి అందుతున్నాయని చెప్పారు. గురువారం రోజు ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఇసాక్ హెర్జోగ్‌తో భేటీ సందర్భంగా మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. వ్యూహాత్మకంగా ఇరుదేశాల సంబంధాలు బలోపేతం అవుతున్నాయని, యావత్ ప్రపంచంలో ఈ బంధానికి సముచిత ప్రాధాన్యత లభిస్తోందన్నారు. సైన్స్, ఆవిష్కరణలు, ఉన్నత విద్యాసంస్థలు వంటి విభాగాల్లో ఇజ్రాయెల్‌కు అద్భుత నైపుణ్యం ఉందని ప్రధాని మోదీ కొనియాడారు. ప్రత్యేకించి జల వనరుల సమర్థ నిర్వహణ, వ్యవసాయ సాంకేతికత వంటి విభాగాల్లో ఇజ్రాయెలీ టెక్నాలజీని, పద్ధతులను భారత్ పాటిస్తోందన్నారు. వాటి వల్ల అమోఘమైన ఫలితాలు వస్తున్నాయని ఆయన చెప్పారు.

# జూబ్లీహిల్స్‌లో భారీ అగ్ని ప్రమాదం


## - ప్రాణాలతో బయటపడిన ఆ నలుగురు



**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో అగ్నిప్రమాదాలు జరగడం, కొన్ని సార్లు ప్రజలు ప్రాణాలు కోల్పోవడం, మరికొన్నిసార్లు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బయటపడటం కొత్తేమీ కాదు. జనవరి నెలలో నాంపల్లిలోని ఫర్నిచర్ దుకాణంలో జరిగిన అగ్నిప్రమాద ఘటన ఐదుగురు మృతి చెందారు. ఈ విషాధ ఘటన మరువక ముందే ఫిబ్రవరి 20న అమీర్‌పేట మైత్రీవనం చౌరస్తాలోని ఆదిత్య ఎన్‌క్లేవ్ భవనంలో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో చిక్కుకున్న ప్రాణాలతో బయ టపడ్డారు. తాజాగా జూబ్లీహిల్స్?లోని ఓ వస్త్రదుకాణంలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ప్రాణాలతో బయటపడిన ఆ నలుగురు : జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 36లోని ఓ వస్త్రదుకాణంలో జరిగిన అగ్ని ప్రమాదం కలకలం సృష్టించింది. చెక్‌పోస్ట్ మెట్రో స్టేషన్ సమీపంలోని ఓ వస్త్ర దుకాణం వెలపల అంటుకున్న మంటలు క్రమంగా నాల్గో అంతస్తు వరకూ వ్యాపించాయి. భవనానికి ముందు భాగంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్?తో చేసిన దేవాలయ నమూనా పూర్తిగా దగ్ధమైంది. గత కొంత కాలంగా స్టోర్ మూసి వేసి లోపల ఆధునీకరణ పనులు చేస్తున్నారు. వారం రోజులుగా నలుగురు అక్కడ పని చేస్తున్నారు. వారంతా మంటలు గమనించి అతి కష్టంమీద బయటకు వచ్చారు.వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం : మొదటి అంతస్తు నుంచి వ్యాపించిన మంటలు నాల్గో అంతస్తు వరకూ వ్యాపించడం గమనించిన స్థానికులు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందిచారు. ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పివేశారు. ఘటనాస్థలంలో డీఆర్ఎఫ్, ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు సైతం చేరుకుని ఫైర్ సిబ్బందికి ఆటంకం కలగకుండా చూశారు.

## చిన్నారుల భద్రత కోసం

# పటిష్ఠ చర్యలు




**అమరావతి, ఫిబ్రవరి 26 :** సురక్షిత బాల్యంతోనే సుస్థిర భవిష్యత్తు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వ్యాఖ్యానించారు. ఏపీ వ్యాప్తంగా 'ఆపరేషన్ చిన్నారి తల్లి' ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన 'ఆపరేషన్ చిన్నారి తల్లి' పోస్టర్‌ను మంగళగిరి డీజీపీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీజీపీ మీడియాతో మాట్లాడారు.లైంగిక నేరాల నివారణే లక్ష్యంగా చర్యలు..చిన్నారులపై లైంగిక నేరాల నివారణే లక్ష్యంగా చర్యలు చేపట్టామని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా పేర్కొన్నారు. పోక్సో కేసుల్లో జీరో పెండెన్సీ – 60 రోజుల్లో ఛార్జ్‌షీట్లు, స్పీడ్ ట్రయిల్ మానిటరింగ్ ద్వారా శిక్షల శాతం పెంచుతున్నామని తెలిపారు. తరచూ లైంగిక నేరాలకు పాల్పడే వారిపై సెక్సువల్ ఆఫెండర్స్ షీట్స్ నమోదు చేస్తున్నామని స్పష్టం చేశారు. సున్నిత ప్రాంతాల్లో పటిష్టమైన రాత్రి గస్తీ నిర్వహిస్తున్నామని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడీలు, హాస్టళ్లలో 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్'లపై అవగాహన కార్యక్రమాలు... చిన్నారుల తల్లులను అప్రమత్తం చేస్తున్నామని వివరించారు. బాధితులకు కౌన్సిలింగ్, పునరావాస సహాయం కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. మహిళలు, చిన్నారుల భద్రతకు పెద్దపీట వేస్తున్నామని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు.

# దేశ ఔన్నత్యం కోసం పాటుపడిన సావర్కర్





**మన మహతి. న్యూస్ .ప్రతినిధి నారాయణపేట జిల్లా**

మక్తల్ నియోజకవర్గం.విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం వీర సావర్కర్ చౌరస్తా లో వీర దామోదర్ సావర్కర్ వర్ధంతిస్థానిక మక్తల్ పట్టణంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో వీర సావర్కర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు అనంతరం విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్, బజరంగ్ దళ్ జిల్లా కో-కన్వీనర్ భీమేష్, వారు మాట్లాడుతూ వీర సావర్కర్ 1966 ఫిబ్రవరి 26న బొంబాయిలో మరణించారు. ఆయన ఫిబ్రవరి 26 1883 నుండి ఆహారం, నీరు, మందులు మానేసి, 'ఆత్మసమర్పణ' ఉపవాస దీక్ష) ద్వారా మరణాన్ని ఆహ్వానించారు,26 ఫిబ్రవరి 1966 మరణించిన ప్రదేశం బొంబాయి , మహారాష్ట్ర.ఆయన హిందూత్వ భావజాలాన్ని అభివృద్ధి చేసిన ప్రముఖ భారత గొప్ప రచయితకవి, రాజకీయ నాయకుడు, మరియు స్వాతంత్ర్య సమరయోధుడు,వీర్ సావర్కర్ తన జీవిత చివరి రోజుల్లో "ఆత్మసమర్పణ" జీవితం సమాజానికి ఉపయోగపడనప్పుడు దాన్ని త్యాగం చేయడం) నిర్ణయిం చుకున్నా రు. అని తెలపడం జరిగిందిఅనంతరం మున్సిపల్ కమిషనర్ ఎనోమెంట్ ఈ ఓ కి వినతి పత్రం అందజేశారు జాతీయ రహదారి పక్కన గల సర్వే నంబర్ 35 శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయ స్థలములో ఎటువంటి పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం చేయొద్దని తెలపడం ఒకవేళ పబ్లిక్ టాయిలెట్స్, బాత్రూమ్స్, నిర్మాణము చేయాలను కుంటే ప్రతి సంవత్సరము జరిగే బ్రహ్మోత్సవాల సందర్భంగా రామ్ లీలా మైదానంలో దేవాలయ స్థలంలో చివరి భాగాన నిర్మాణము చేయాలని అక్కడ నిర్మాణం చేస్తే ఎవరికీ ఎలాంటి అభిప్రాయ బేధం ఉండదని తెలపడం జరిగిందిఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు విశ్వహిందూ పరిషత్ పట్టణ కార్యదర్శి మల్లికార్జునరావు,బజరంగ్ దళ్ సంయోజక్ రాహుల్, సాహ సంయోజక్ శివ, సాహ సంజక్ మూర్తి, శ్రీను,అక్షయ్, నాగరాజు, భరత్,శివ,మహేష్ సగర్, రామకృష్ణ,రమేష్, అనిల్,తదితరులు పాల్గొన్నారు

# డ్రైనేజీని శుభ్రపరచరూ....

**మన మహతి న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**

పాల్వంచ పట్టణం 38 వ వార్డులోని టీచర్స్ కాలనీ ముత్యాలమ్మ గుడి ఎదురు గా ఉన్న అపోలో ప్రకాష్ ఇంటి పక్కన నుండి ప్రారంభమయ్యే పెద్ద డ్రైనేజీభారీ ఎత్తున జామై ఉన్నది.దానిలో భాగంగా అక్కడ దోమలు,ఈగలు కుప్పల కుప్పలుగా ఉన్నాయి. దుర్వాసన వస్తుంది. పిల్లలకు,పెద్దలకు జ్వరాలు,టైఫాయిడ్, మలేరియా వచ్చే అవకాశం ఉన్నందున దయచేసి ప్రభుత్వ అధికారులు గమనించి ఈ సమస్యను పరిష్కరించగలరని అంతేకాక అక్కడ ఆయిల్ బాల్స్ మరియుదోమల మందు చల్లించాలని మరియు డ్రైనేజీ క్లీనింగ్ చేయించవలసిందిగా ప్రజలు కోరుతున్నారు.



# మక్తల్ 16వ వార్డ్ లో తాగునీటి పైప్ లైన్ పనుల ప్రారంభానికి చర్యలు.



**మన మహతిని ప్రతినిధి నారాయణపేట జిల్లా.**మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డులో మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు స్థానికంగా తాగునీటి ఇబ్బందులు ఉన్న ప్రాంతాల్లో పైప్ లైన్ వేసేందుకు చర్యలు ఊపందుకోనున్నాయి. ఇందులో భాగంగా 15 లక్షల రూపాయల నగర అభివృద్ధి నిధులతో దాదాపు 900 మీటర్ల మేరకు స్థానిక వార్డులో పైప్ లైన్ లేని ఏరియాలో తాగునీటి పైప్లైన్ వేసేందుకు నిధులు మంజూరయ్యాయని, తాగునీటి పైప్ లైన్ సామాగ్రి సైతం చేరుకుందని, వెంటనే పైప్ లైన్ పనులు ప్రారంభిస్తున్నామని వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని తెలిపారు. వేసవికాలం ప్రారంభం అవుతున్న సందర్భంగా ఎలాంటి తాగునీటి ఇబ్బందులు ఉండకుండా, అందరికీ సౌకర్యం ఉండాలని ఉద్దేశంతో అడిగిన వెంటనే పైప్ లైన్ కేటాయించిన మంత్రి వాకిటి శ్రీహరి కి ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఏఈ నాగ శివ, ఇంజనీర్ సత్యం ,కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్కూరి రవికుమార్, రాం నారాయణ, శాలంబిన్, వల్లంపల్లి రవికుమార్, ఈరన్న, సయ్యద్ సలీం, రంజాన్, నీలి రాము పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ -- 2026" రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహణ.

**- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్.**






**సంగారెడ్డి, ఫిబ్రవరి 26,నివాస్ న్యూస్ :**

రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజలను రోడ్డు ప్రమాదాల నుంచి రక్షించాలనే లక్ష్యంతో గౌరవ డీజీపీ గారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమమే "అరైవ్ అలైవ్ -- 2026".జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్, ఆదేశాల మేరకు ఈ రోజు తేది 26.02.2026న జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలోని విద్యాసంస్థలు, ప్రధాన కూడళ్లలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా విద్యార్థులు మరియు వాహనదారులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భ ంగా జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. రోడ్డు పై పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇతరుల తప్పులు, నిర్లక్ష్యం లేదా ఆకస్మిక పరిస్థితులను ముందుగానే అంచనా వేసి జాగ్రత్తగా వాహనం నడపాలని ఎస్పీ సూచించారు.

# టి. జగ్గారెడ్డి రాజ్యసభ నియామకాలపై ఢిల్లీలో ముమ్మర ప్రయత్నాలు.

**- వి. హనుమంతరావు, జెట్టి కుసుమ కుమార్ పేర్లు ప్రతిపాదన.**



**సంగారెడ్డి, ఫిబ్రవరి 26,మన మహతి న్యూస్ :**

తెలంగాణలో ఖాళీ అయిన రాజ్యసభ స్థానాల భర్తీ నేపథ్యంలో కాంగ్రెస్ తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి ఢిల్లీలో పార్టీ జాతీయ నాయకత్వాన్ని కలిశారు. ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మరియు రాష్ట్ర ఇన్‌చార్జ్‌తో కూడా చర్చించినట్లు తెలిపారు.జగ్గారెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసి వి. హనుమంతరావు, జెట్టి కుసుమ కుమార్‌లకు రాజ్యసభ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ముందస్తు షెడ్యూల్ కారణంగా రాహుల్ గాంధీను ప్రత్యక్షంగా కలవలేకపోయినప్పటికీ, ఆయన నిర్ణయం మేరకే తుది నిర్ణయం ఉంటుందని పేర్కొన్నారు.వి. హనుమంతరావుకు అనుభవం ఆధారంవి. హనుమంతరావు తెలంగాణలో అనేక ముఖ్యమంత్రులతో కలిసి పనిచేసిన అనుభవజ్ఞుడు. ఇప్పటికే మూడు సార్లు రాజ్యసభ సభ్యుడిగా సేవలందించారు. గతంలో రాజీవ్ గాంధీ, సోనియా గాంధీలు ఆయనకు అవకాశాలు కల్పించారని జగ్గారెడ్డి గుర్తుచేశారు. వయసులో పెద్దవారైనా చురుకుగా పార్టీకి సేవలందిస్తున్నందున మరోసారి అవకాశం ఇవ్వాలని కోరినట్లు తెలిపారు.

జెట్టి కుసుమ కుమార్‌కు యువనాయకత్వం గుర్తింపుజెట్టి కుసుమ కుమార్ యూత్ కాంగ్రెస్, స్టూడెంట్ లీడర్‌గా చురుకుగా పనిచేస్తున్నారని జగ్గారెడ్డి వివరించారు. కమ్మ సామాజిక వర్గానికి చెందిన యువనాయకుడిగా ఆయనకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆయన కుటుంబం స్వాతంత్ర్య సమరయోధుల నేపథ్యముండి, తరతరాలుగా కాంగ్రెస్ పార్టీతో అనుబంధం కలిగి ఉందని తెలిపారు.రాజ్యసభ అవకాశాలపై సానుకూలంగా పరిశీలిస్తామని ఖర్గే హామీ ఇచ్చినట్లు జగ్గారెడ్డి వెల్లడించారు. తుది నిర్ణయం రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలోనే ఉంటుందని స్పష్టం చేశారు.

# ఈత చెట్లను నరికిన పెద్ద బాలప్పపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ మహేష్ గౌడ్...**



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**ఊట్కూరు మండల పరిధిలోని పెద్దపొర్ల గ్రామ శివారులో రైతు మద్దెల బండ బాలప్ప తన వ్యవసాయ పొలం సమీపంలో ఉన్న 40 ఈత చెట్లను నరికి వేయడం దారుణమని తక్షణమే అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.గురువారం మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో ఏర్పాటుచేసిన స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈత చెట్లు నరికి వేయడమంటే కల్లు గీత కార్మికుల పొట్ట కొట్టడమేనని ఆందోళన వ్యక్తం చేశారు.ఈత చెట్లు నరకడం చట్టరీత్య నేరమని తక్షణమే సంబంధిత శాఖ అధికారులు విచారణ చేపట్టి ఈత చెట్ల నరికివేతకు కారకుడైన పెద్ద బాలప్పపై కఠిన చర్యలు తీసుకొని మళ్ళీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని మహేష్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు ఆంజనేయులు గౌడ్, శివయ్య గౌడ్,రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'ప్రమాణ 2026'కు సర్వం సిద్ధం.

**- ప్రతిభ, అనుభవపూర్వక అభ్యాసంతో అలరించనున్న వార్షిక మహోత్సవం.**



GITAM
DEEMED TO BE UNIVERSITY



**సంగారెడ్డి,ఫిబ్రవరి 26,మన మహతి న్యూస్ :**

ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న వార్షిక ఉత్సవం 'ప్రమాణ 2026'ను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఈనెల 27, 28 తేదీలలో ఘనంగా నిర్వహించనుంది. డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ మార్గదర్శకత్వంలో స్టూడెంట్ ఆర్గనైజింగ్ అండ్ లీడర్‌షిప్ కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుగనున్నాయి.ముందస్తు కార్యక్రమాలతోనే ఈ యేడాది ప్రమాణ ఉత్సాహంగా ప్రారంభమైంది. ఈనెల 24 నుంచి 26 వరకు నృత్య, పాటల పోటీలు, ఆటో ఎక్స్‌పో, ముఖాముఖి చర్చలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాలన్నింటిలో హైదరాబాద్ క్యాంపస్ అధికార మస్కట్ 'రోరో' ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.ప్రమాణ 2026 తొలిరోజు ఆటో ఎక్స్‌పోతో శుభారంభం కానుంది. ఈ సందర్భంగా ది డెక్కన్ ప్రాజెక్ట్, ది హెడ్‌లైనర్ బ్యాండ్ ప్రదర్శనలు, ప్రముఖ నేపథ్య గాయని గీతా మాధురి గాన విన్యాసం, అలాగే ఐజీ చీూచీర్ణ్ హై-ఎనర్జీ డీజే సెట్ విద్యార్థులను ఉర్రూతలూగించనున్నాయి.చివరి రోజు ఈనెల 28న కశ్యప్ ప్రదర్శనలతో పాటు ఐజీ ఞాఘ్తీవఞ అద్భుతమైన ఈడీఎం షో ప్రేక్షకులను ఆకట్టుకోనుంది. నృత్యం, సంగీతం, నాటకం, సాంస్కృతిక యుద్ధాలు వంటి ఉన్నత స్థాయి పోటీలు ప్రత్యేకంగా నిర్వహించనున్నారు.ఇక 'మూడు రోజులు -- మూడు అనుభూతులు' అనే థీమ్‌తో మోటార్ స్పోర్ట్స్, గ్లామ్ అండ్ గాలా, ప్రధాన పాత్ర వంటి విభిన్న ఇతివృత్తాలతో వేడుకలను రూపొందించారు."ప్రమాణ ఒక ఉత్సవం మాత్రమే కాదు; ఇది ఆచరణాత్మక అభ్యాస వేదిక. ప్రణాళిక, బడ్జెట్, అమలు, సమన్వయం, సమయ నిర్వహణ వంటి భవిష్యత్ కెరీర్‌కు అవసరమైన జీవన నైపుణ్యాలను విద్యార్థులు ఇక్కడ నేర్చుకుంటారు. ఆనందాన్ని ఆస్వాదిస్తూ నేర్చుకోవడం ఈ వేడుక ప్రత్యేకత. బాధ్యతతో కూడిన వేడుకల సమతుల్యతే ప్రమాణ అసలైన నిర్వచనం" అని క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తెలిపారు.మొత్తంగా, తరగతి గదికి మించి ప్రతిభ, నాయకత్వం, అనుభవపూర్వక అభ్యాసాన్ని అందించే శక్తివంతమైన వేదికగా 'ప్రమాణ 2026' నిలవనుంది.

# కాలం చెల్లిన జీవో 25 ను సవరించాలి

**- తపస్ జిల్లా శాఖ డిమాండ్**

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట. జిల్లా మక్తల్ మండలం**



తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో హేతుబద్ధీకరణ చెయ్యాలని ఆలోచించినందున వెంటనే అందుకు అనుగుణంగా కాలం చెల్లిన జీవో :25 ను ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సవరించి కొత్త జీవో విడుదల చేయాలని తపస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహ రవీందర్ డిమాండ్ చేశారు.ప్రతి పాఠశాలలో 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడినీ కేటాయించాలని, ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఉండాలి అనే ప్రభుత్వ విధానానికి అనుగుణంగా 1:19 ఇద్దరూ ఉపాధ్యాయులు ఉండాలనీ"పేర్కొన్నారు. సాధ్యమైనంతవరకు ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చూస్తేనే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు బలోపేతం అయ్యే అవకాశం ఉంటుందని"పేర్కొన్నారు. ఉపాధ్యాయులు దీర్ఘకాల సెలవులు పెట్టిన సందర్భంలో వారి స్థానంలో అర్హత గల వారిని ప్రత్యేక వాలంటీర్లుగా నియమించాలని దీనివల్ల విద్య బోధనకు ఎలాంటి ఆటంకం కలుగకుండా ఉంటుందని తెలిపారు.ప్రాథమికోన్నత పాఠశాలల్లో కచ్చితంగా పిఈటిలను నియమించాలనిపెండింగ్ లో ఉన్న పిఆర్సి . ఏ లను త్వరగా ప్రకటించాలని కోరారు.

# ప్రశాంత్ నగర్‌లో విద్యుత్ సమస్యలకు చెక్...

- రెండు ట్రాన్స్ఫార్మర్ల ప్రారంభం






**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి** లక్ష్మీ దేవి పల్లి మండలం ప్రశాంత్ నగర్ గ్రామ పంచాయతీలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.విద్యుత్ శాఖ అధికారుల సమన్వయంతో ఏర్పాటు చేసిన రెండు కొత్త ట్రాన్స్ఫార్మర్లను పంచాయతీ సర్పంచ్ అజ్మీరా లైలా ప్రారంభించారు.ఈ క. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.కొత్త ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు ద్వారా గ్రామంలో విద్యుత్ సరఫరా మెరుగుపడుతుందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు.

# ‘అరైవ్ అలైవ్’: డ్రైవర్ల కంటి వెలుగుతోనే రోడ్డు భద్రత

**మల్కాజిగిరి పోలీసుల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు; 366 మంది డ్రైవర్లకు పరీక్షలు**









**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాపుర ఫిబ్రవరి 26 (ప్రతినిధి):**రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ చేపట్టిన ‘అరైవ్ అలైవ్’ కార్యక్రమంలో భాగంగా మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసులు భారీ మోటార్ వాహన డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహించారు. రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ సహకారంతో చెర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియా, ఆటోనగర్ ప్రాంతాల్లో నిర్వహించిన ఈ శిబిరాలకు విశేష స్పందన లభించింది.

- **ప్రధాన ఘట్టాలు:**

పరీక్షల వివరాలు: చెర్లపల్లిలోని ఐ ఓ సి ఎల్, బిపిసిఎల్ సంస్థల్లో సోలిస్ ఐ కేర్ సహకారంతో నిర్వహించిన శిబిరాల్లో 180 మంది, ఆటోనగర్‌లోని శ్రీనివాస టూర్స్ అండ్ ట్రావెల్స్‌లో డా. అగర్వాల్ మరియు నేత్ర ఐ కేర్ సహకారంతో నిర్వహించిన శిబిరంలో 186 మంది.. మొత్తం 366 మంది డ్రైవర్లు పరీక్షలు చేయించుకున్నారు.

- **వైద్యుల నిర్ధారణ:** పరీక్షలు చేయించుకున్న వారిలో పలువురికి కటారాక్ట్ (ముత్యపుపొర), ప్టెరిజియం వంటి సమస్యలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. బాధితులకు తదుపరి చికిత్సతో పాటు, అవసరమైన వారికి కంటి అద్దాలను సూచించారు.

డ్రైవర్ల సమస్యలు - అధికారుల స్పందన

ఈ సందర్భంగా నిర్వహించిన చర్చా కార్యక్రమంలో డ్రైవర్లు తమ ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

- **హెడ్ లైట్ల గ్లేర్:** ఎదురుగా వచ్చే వాహనాల హై-ఇంటెన్సిటీ ఎల్ఈడి హెడ్‌లైట్ల వల్ల కళ్లు బైర్లు కమ్మి ప్రమాదాలు జరుగుతున్నాయని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు.
- **స్పందన:** ఫోకస్ చేసిన ఎల్ఈడి లైట్లు వాడటం చట్టవిరుద్ధమని ట్రాఫిక్ అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని, హెడ్‌లైట్లను హాఫ్-కవర్ చేయాలని సూచించారు.
- **రోడ్ల దుస్థితి:** చెర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో ప్రమాదకరమైన గుంతలు, అసురక్షిత యూ-టర్న్ పాయింట్లపై ఫిర్యాదులు అందాయి. గత వారంలోనే 3-4 వాహనాలు ఇక్కడ ఇరుక్కుపోయినట్లు డ్రైవర్లు తెలిపారు.
- **స్పందన:** ఈ మౌలిక వసతుల సమస్యలపై తక్షణమే ( ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ) అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని అదనపు డీసీపీ ప్లాంట్ యాజమాన్యానికి సూచించారు. “డ్రైవర్ల దృష్టి ఆరోగ్యం బాగుంటేనే రహదారులు సురక్షితంగా ఉంటాయి. రవాణా కారిడార్‌లలో పనిచేసే డ్రైవర్ల క్షేమం కోసమే ఈ శిబిరాలు.” - నిర్వాహకులుఈ కార్యక్రమంలో మల్కాజిగిరి రోడ్ సేఫ్టీ డీసీపీ మనోహర్, ట్రాఫిక్ అదనపు డీసీపీ శ్రీనివాస్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ అసోసియేట్ డైరెక్టర్ ఎం. సావిత్రి, కుషాయిగూడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. డ్రైవర్ల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించిన పోలీసులకు, కౌన్సిల్ సభ్యులకు కార్మిక వర్గం కృతజ్ఞతలు తెలిపింది.

# నారాయణపేట జిల్లా కొత్త కలెక్టర్ గా ప్రతీక్ జైన్ నియామకం



**మన మహతి న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఐఏఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా,నారాయణపేట జిల్లాకు నూతన కలెక్టర్ను ప్రభుత్వం నియమించింది. ఇప్పటివరకు వికారాబాద్ జిల్లా కలెక్టర్గా పనిచేస్తున్న ప్రతీక్ జైన్ను నారాయణపేట జిల్లాకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నారాయణపేట కలెక్టర్గా పనిచేసిన సిక్తా పట్నాయక్ బదిలీ కావడంతో, ఆ స్థానంలో ప్రతీక్ జైన్ బాధ్యతలు స్వీకరించనున్నారు.

# జనసేన క్రియాశీల సభ్యత్వ. నమోదు ప్రారంభం.

**మన మహతి న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా**
మక్తల్ నియోజకవర్గం లో జనసేన పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యం లో నారాయణపేట జిల్లా వివిధ నియోజక వర్గ మండలాల్లో జనసేనపార్టీ అధినేత శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలమేరకు మరియు మహబూబ్ నగర్ పార్లమెంటరీ ఇంచార్జ్ ముమ్మా రెడ్డి ప్రేమ్ కుమార్ ఆదేశాల మేరకు
క్రియాశీల సభ్యత్వాలు నేటి నుండి దేశ వ్యాప్తంగా ప్రారంభమైన శుభ సందర్భం లో స్థానిక శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం లో పూజ కార్యక్రమం నిర్వహించి
ఘనంగా ఉద్యమి క్రియాశీల సభ్యత్వాలు మొదలు పెట్టడడం జరిగింది ఈ సందర్భం లో రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ
ఉద్యమి కార్యక్రమం ఒక మహోన్నతమైన కార్యక్రమం దేశం లో ఎక్కడ లేని విధంగా పార్టీ కోసం పని చేసే జనసైనికులకు అనుకోకుండా ఆపద జరిగిన మృతి చెందిన సమయం లో వాళ్ల కుటుంబ సభ్యులకు ఎంతో కొంత ఆసరాగా ఉండాలని మేలు జరగాలని ఈ ఉద్యమి సభ్యత్వాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ప్రతి జనసైనికుడు 400 రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే ఐదు లక్షల రూపాయలు ఇన్స్యూరెన్స్ ఆ




కుటుంబానికి ఇవ్వడం జరుగుతుంది మరియు ఆక్సిడెంట్ లో చిన్న చిన్న గాయాలు తగిలితే 2 లక్షల వరకు జనసైనికుడి ఆస్పత్రి ఖర్చులు ఇవ్వడం జరుగుతుంది కావున ప్రతి ఒక్కరు జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు నచ్చిన వారు పార్టీ సభ్యత్వం తీసుకోవాలని
నారాయణపేట జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమి సభ్యత్వ కార్యక్రమాన్ని తీసుకెళ్తాం అని ఆయన అన్నారు ఈ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం నేటి నుండి మార్చ్ 10 వ తేదీ వరకు ఉంటుంది ఈ సభ్యత్వాలను చేసే వాలంటీర్లకు లింక్ ఇవ్వడం జరిగింది వారిని మా అధినేత పవన్ కళ్యాణ్.ఒక గొప్ప ఆలోచనతో మూడు పేర్లతో నామకరణం చేశారు ఉద్యమి అంటే సభ్యత్వం తీసుకునే వారు సాధక్ అంటే సభ్యత్వం చేసే వారిని ప్రదాత అంటే పార్టీ కి బలంగా అన్ని విధాలుగా పార్టీ కోసం పని చేసే వారిని ఇలా మూడు రకాలుగా మా అధినేత నామకరణం చేశారుఈ కార్యక్రమంలో పాల్గొన జనసేన నాయకులు - రామన్ గౌడ్, గౌడి బాల్ రాజ్ రెడ్డి శివ ప్రసాద్ ఉమేష్, శివ, పవన్, కె ప్రవీణ్, విజయ్ కుమార్, రవి కుమార్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.పార్టీ సభ్యత్వం తీసుకోవాలనే వారు
ఈ క్రింది నంబర్లను సంప్రదించండి
8498920204
9177718380
7036981199

# అపర భగీరథ ప్రయత్నం:రేగళ్ల పెద్దతండా సర్పంచ్ లావుడ్య పూర్ణ

- తాగునీటి ఎద్దడి నివారణకు ఇంటింటికి నల్లాలు



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవిపల్లి**
వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామ ప్రజలు దాహార్తితో ఇబ్బందులు పడకుండా తాగునీటి ఎద్దడి నివారణకు రేగళ్ల పెద్దతండా సర్పంచ్ లావుడ్య పూర్ణ ప్రత్యేక చర్యలు చేపట్టారు. గురువారం తన గిరిజన గ్రామంలో ఇంటింటికీ స్వయంగా నల్లాలు బిగించి నీటి సౌకర్యాన్ని కల్పించారు.
ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి ప్రతిఫలంగా వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా స్వంత ఖర్చుతో ప్రతి ఇంటికి పంపులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నీటిని వృథా చేస్తే భవిష్యత్ తరాలకు ఇబ్బందులు కలుగుతాయని అన్నారు.అవసరమైన మేరకే నీటిని వినియోగించి, తాగునీటిని సంరక్షించుకోవాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాలక వర్గం సభ్యులు, ప్రజలు యువకులు పాల్గొన్నారు

# శ్రీవిద్య సుధాకర్ ఎంగేజ్మెంట్ కు హాజరై శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన ఆర్ డి ఓ రమేష్ రాథోడ్, డి ఎస్ వెంకన్న , వీ ఎన్ నాయక్, ఎమ్మార్వో కొమ్మి, సీఈవో రాజేష్, రాజు నాయక్,







**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి 26 న్యూస్**
హనుమకొండ జిల్లా ఉషోదయ కాలనీ రోడ్ నెంబర్ 17 లో ఈరోజు ఘనంగా లావుడియా విజయ హేమ నాయక్ కుమార్తె శ్రీవిద్య గుగులోతు మంజుల సుందర్ కుమారుడు సుధాకర్ ఎంగేజ్మెంట్ కు హాజరై శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించిన హన్మకొండ ఆర్డిఓ రమేష్ రాథోడ్, ఘన్పూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న, బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్ వేలేరు ఎమ్మార్వో కొమ్మి, టి ఇ ఎన్ జి ఎస్ సంఘ నాయకులు రెవెన్యూ డిపార్ట్మెంట్ తారాబాయి,లావుడియా శారద రాము నాయక్, బాలు నాయక్, చాంది దాసు నాయక్, విజయ రఘురాం, లావుడియా వనిత గోవర్ధన్, కళ్యాణ్, శ్రవణ్ కుమార్, విజయ హేమ నాయక్, శ్రీకాంత్, లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, జీవన శ్రీ, సెవాగ్, సునీత సునీల్, కల్పన గోపాల్, కిషన్ నాయక్, శ్రవణ్ కుమార్, వెంకన్న,రవి, అమ్రు నాయక్, రాజారాం, గులాబ్ సింగ్, రవినాథ్, ధరమ్ సింగ్, రాహుల్, వెంకటేష్, నారాయణ సింగ్, జట్ మాల్, ప్రమోద్, బాలాజీ, జైపాల్ ఆనంద రవి నాయక్, రజిత రాజన్న, వసంత చీమన్ నాయక్,మమత సరిత, సునీత హనుమంతు, వేణు, కిరణ్, గణేష్, సంతోష్,సంజీవ్, గణేష్, సందీప్, సంతోష్,ఉదయ్ సింగ్, చీమన్ నాయక్, గణపతి, కరణ్, రమేష్, మొదలైన రాజకీయ నాయకులు కుల సంఘాల నాయకులు ఉద్యోగస్తులు వివిధ డిపార్ట్మెంట్ నుండి వచ్చి శ్రీవిద్య సుధాకర్ ను శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించడం జరిగింది

# నూతన కలెక్టర్ అంకిత్ ఐఎఎస్ శుభాకాంక్షలు:గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి.మధుకర్ .



**మన మహతి న్యూస్ పాల్వంచ** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అంకిత్ ఐఎఎస్ ను మర్యాదా పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అభినందనలు తెలిపిన గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి మధుకర్.గతంలో 3 జిల్లాల్లో ఆయన వద్ద పనిచేయటము చాలా ఆనందముగా ఉందని ఈ సందర్భంగా అన్నారు.

# ఢిల్లీ స్థాయి సివిల్స్ కోచింగ్ హైదరాబాద్‌లోనే.. జిల్లాల్లోనూ కోచింగ్ సెంటర్లు.. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రకటన

**హైదరాబాద్**: రాష్ట్రంలోని దళితులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. గురువారం రోజున 59 దళిత కులాల సంఘాల నాయకులతో కలిసి.. హైదరాబాద్ లోయర్ ట్యాంక్ బండ్‌లోని అంబేద్కర్ భవన్, కాచిగూడలోని ఎస్సీ హాస్టల్‌ను మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.. అంబేద్కర్ భవన్‌ను మోడర్న్ కోచింగ్ హబ్‌గా అభివృద్ధి చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రతిభ కలిగిన దళిత విద్యార్థులు.. అన్ని రంగాల్లో సమానంగా రాణించాలంటే చదువు ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. కాచిగూడ హాస్టల్ కాంప్లెక్స్‌ను రెసిడెన్షియల్ అకడమిక్ సెంటర్‌గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం




చేస్తోందని మంత్రి వివరించారు. సివిల్స్ కోచింగ్ కోసం తెలంగాణ నుంచి విద్యార్థులు ఢిల్లీకి వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి ఉందని తెలిపిన మంత్రి అడ్లూరి.. దళితులు ఢిల్లీ లాంటి ఖరీదైన ప్రాంతాల్లో కోచింగ్ తీసుకోవడం చాలా ఖర్చుతో కూడిన పని అని పేర్కొన్నారు. అందుకే ఢిల్లీ స్థాయిలో అందించే సివిల్స్ కోచింగ్ సౌకర్యాలను హైదరాబాద్‌లోనే అందించే దిశగా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యార్థుల కోసం సరికొత్త టెక్నాలజీతో డిజిటల్ లైబ్రరీలు, స్మార్ట్ క్లాస్ రూమ్‌లను ఏర్పాటు చేయడంతో పాటు అనుభవజ్ఞులైన ప్రొఫెసర్లు, పదవీ విరమణ చేసిన సివిల్ సర్వెంట్లతో గెస్ట్ లెక్చర్స్ ఇప్పించాలని భావిస్తున్నట్లు చెప్పారు.

# గిరిజన సంక్షేమ భాషా పండితుల,పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేయాలి: టిపిటిఎఫ్

**మన మహతి న్యూస్ భద్రాచలం** గిరిజన సంక్షేమ శాఖలో ద్వితీయ శ్రేణి భాషా పండితులను, వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను ఉన్నతీకరించాలని, గిరిజన సంక్షేమ పాఠశాలల, ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు ప్రభుత్వాన్ని కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా గిరిజన సంక్షేమ విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం వివక్షతను ప్రదర్శిస్తున్నాయని, సమస్యలపై ఎన్ని మార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ అధికారులు, ప్రభుత్వం పట్టించుకోకపోవడమే అందుకు నిదర్శనమని విద్యా శాఖలో మంజూరు చేసిన విధంగానే గిరిజన సంక్షేమ శాఖ భాషా పండితుల వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులను అప్గ్రేట్ చేయాలని డిమాండ్ చేశారు. టిపిటిఎఫ్ తలపెట్టిన రెండో దశ పోరాట కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు గుగులోతు హరిలాల్ అధ్యక్షతన ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం ముందు తలపెట్టిన నిరసన కార్యక్రమం ఉద్దేశించి బుటారి రాజు మాట్లాడుతూ...కాంట్రాక్టు రెసిడెంట్ టీచర్లను, డైలీ వేజ్ వర్కర్లను రెగ్యులరైజ్ చేసి, టైం స్కెళ్లను వర్తింపజేసి, మొదటి తేదీన వేతనాలు చెల్లించాలని, బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని. రాష్ట్రంలో ఉన్న అన్ని హాస్టలను ఆశ్రమ పాఠశాలలుగా కన్వర్ట్ చేయాలని, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలకు అదనపు సెక్షన్లకు ప్యాటర్న్ ప్రకారం సరిపడు కొత్త




పోస్టులు మంజూరు చేయాలని, 317 అమలు అనంతరం మిగిలిపోయిన స్పౌస్, మెడికల్ గ్రౌండ్, స్థానికత కోల్పోయిన టీచర్లకు న్యాయం చేయాలని, ఉద్యోగులకు ఉపాధ్యాయులకు కామన్ సర్వీస్ రూల్స్ రూపొందించి, పదోన్నతులు ఇవ్వాలని, టిఆర్టి నిర్వహించి ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, అన్ని జిల్లాల్లో ఒకే విధమైన పరిపాలన, పర్యవేక్షణ, అకడమిక్ విధానం అమలు చేయాలని, అకడమిక్ పర్యవేక్షణకు విద్యా సంబంధిత అధికారులను నియమించాలి, గిరిజన ప్రాథమిక పాఠశాలలలో సర్వీస్ పర్సన్లను నియమించాలని, ఆశ్రమ పాఠశాలల లోని వసతి గృహాలకు హాస్టల్ వెల్ఫేర్ అధికారుల పోస్టులు మంజూరు చేయాలని, గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు హెడ్మాస్టర్ పోస్టులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఐటీడీఏ భద్రాచలం ఏపీవో జనరల్ డేవిడ్ రాజుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు జి.హరిలాల్, జె.రాంబాబు, రాష్ట్ర కౌన్సిలర్లు బి.ప్రసాదరావు, కె.మాధవరెడ్డి రాష్ట్ర అకాడమిక్ సెల్ సభ్యులు మునిగడప రామాచారి, గిరిజన ఉద్యోగుల సంఘం బాధ్యులు ఎం.ప్రతాప్ సింగ్, వివిధ మండలాల నాయకులు బి.ప్రకాష్ రావు, బి.రవి బి.వీరన్న, బి.సుందర్, మోహన్, భాస్కర్, సురేష్, కోటయ్య, వీరన్న రాంబాబు, సత్యనారాయణ, రాజేష్ పాల్గొన్నారు.

# విధుల్లో జాప్యాన్ని సహించేది లేదు:గిరిజన ఇంజనీరింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకర్.



**మన మహతి న్యూస్ భద్రాచలం** సమీక్ష సమావేశములో గిరిజన ఇంజనీరింగ్ శాఖ ఉద్యోగులను ఉద్దేశించి మారుమూల ఏజెన్సీ ప్రాంతాల నుండి వచ్చే గిరిజన ప్రజానీకముతో మర్యాద పాటిస్తూ త్వరితముగా సేవలు అందించి గౌరవ ప్రాజెక్ట్ అధికారి కు మంచి పేరు తేవాలని సూచించారు. విధుల్లో జాప్యాన్ని, విడిచి పనిచేయాలని సూచించారు. మార్చి నుండి ప్రతి ఉద్యోగి రోజువారి పనితనాన్ని రిజిస్టర్ లో నమోదు చేయాలనీ ఉద్యోగులకు సూచించారు.

# గ్రామీణ ప్రాంతాల్లో డొంక రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

**- అసెంబ్లీలో మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాదు విజ్ఞప్తి!**

**మన మహతి ప్రతినిధి:బ్రమరాంబ అమరావతి న్యూస్:ఫిబ్రవరి. 27**
ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గంలో మండలగ్రామీణ ప్రాంతాల్లో డొంక రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గురువారం మాట్లాడుతూ రైతులు వ్యవసాయ ఉత్పత్తులను డొంక రోడ్లపైనే తరలిస్తారని అన్నారు.గడచిన ఏడేళ్లుగా ఎన్నో ప్రకృతి వైపరీత్యాల వల్ల డొంక



రోడ్లు చాలా చోట్ల ధ్వంసమయ్యాయన్నారు. కానీ వీటి అభివృద్ధికి ఒక్క రూపాయి నిధులు కూడా కేటాయించలేదన్నారు. అన్నీ వున్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో నిధులు ఉన్నా కూడా వీటి వినియోగాన్ని ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. ఇది ఒక్క మైలవరం నియోజకవర్గానికే పరిమితమైన సమస్య కాదని,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్య అన్నారు.గతంలో ఏ.ఎం.సిల ఆధ్వర్యంలో డైరెక్టర్లు,స్థానిక పాలకులు అందరూ భాగస్వాములై మార్కెట్ యార్డుల నిధులు వెచ్చించి డొంక రోడ్లను అభివృద్ధి చేసేవారన్నారు. ప్రభుత్వం దీనిపై పరిశీలించి ఏ.ఎం.సి నిధులతో డొంక రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకునే విధంగా తగు అనుమతులు జారీ చేయాలని అసెంబ్లీ సమావేశాల్లో కోరిన మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్.

# తిరువూరు నియోజకవర్గ పరిధి అభివృద్ధి పనులపై కలెక్టర్ లక్ష్మీ షా తో చర్చించిన శాసనసభ్యులు కొలికపూడి



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ విజయవాడ న్యూస్:ఫిబ్రవరి.27**
ఎన్టీఆర్ జిల్లావిజయవాడ కలెక్టర్ కార్యాలయంసీఎం క్యాంపు కార్యాలయం నందు త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో జరగబోయే ఎన్టీఆర్ జిల్లా ప్రజా ప్రతినిధుల మరియు అధికారుల సమావేశం సందర్భంగా ఈరోజు విజయవాడలోని కలెక్టర్ కార్యాలయం నందు కలెక్టర్ లక్ష్మిశా తో సమావేశమై తిరువూరు నియోజకవర్గ పరిధిలోని అభివృద్ధి పనులకు సంబంధించి చర్చించిన తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు

# కిలేశ పురం గ్రామ ప్రజలకు అనుగుణంగా విద్యుత్ కేంద్ర నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన - శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్

**- నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు కూటమి ప్రభుత్వం కృషి!**
**- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు!**

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ ఇబ్రహీంపట్నం న్యూస్:ఫిబ్రవరి.27**
ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీం పట్నం మండలం కిలేశపురం గ్రామములో ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు ప్రత్యేక కార్యాచరణతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలోని కిలేశపురం గ్రామంలో రూ.4.2 కోట్ల హడ్కో నిధులతో 33/11 కెవి విద్యుత్తు ఉపకేంద్రం నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గురువారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ కిలేశపురం గ్రామంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ముందుచూపుతో సబ్ స్టేషన్ నిర్మాణాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. దీనివల్ల లో ఓల్టేజీ,బ్రేక్



డౌన్ సమస్య తీరిపోనున్నాయని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాలకు నిరంతరం అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయాలనే ప్రధాన లక్ష్యంతో విద్యుత్తు ఉప కేంద్రాల నిర్మాణాలకు రాష్ట్రప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రానున్న వేసవి దృష్ట్యా విద్యుత్తు సరఫరాకు అంతరాయం



లేకుండా తగు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ),ఎన్డీఏ కూటమి నేతలు,తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరు లైన్ బజార్లో రంజాన్ తోఫా పంచిపెట్టిన

**- అల్లా దైవ సేవకురాలు - అబిదా ఖాతున్**



**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్:ఫిబ్రవరి. 27** ఎన్టీఆర్ జిల్లాతిరువూరు పట్టణం లైన్ బజార్లో అల్లా దైవ సేవకురాలు అభిదా ఖాతున్ ఇంటి వద్ద అభిదా ఆరిఫ్ అండ్ సన్స్ పేరిట పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందించారుపవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పేద మహిళలు పాల్గొన్నారు.వారికి అవసరమైన నిత్యావసర సరుకులు అందజేయడంతో వారి ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. రంజాన్ పండుగను ప్రతి పేద కుటుంబం సంతోషంగా జరుపుకోవాలనే సంకల్పంతోనే ఈ తోఫా పంపిణీ చేస్తున్నట్లు అభిదా ఖాతున్ తెలిపారు.ప్రతి ఏడాది ఇదే విధంగా సహాయ కార్యక్రమాలు చేపడుతూ, అవసరమైన వారికి తోడ్పాటు అందిస్తున్న అభిదా ఖాతున్ సేవలను స్థానిక ముస్లిం ప్రజానీకం అభినందించింది. ఆమె సేవా భావం మరెందరికో ఆదర్శంగా నిలుస్తోందని పలువురు పేర్కొన్నారు.

# అధిక ఫీజులు వసూలు చేస్తే ప్రైవేటు స్కూల్స్ అనుమతి రద్దు.. సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

**హైదరాబాద్:**ప్రస్తుతం ఎక్కడ చూసినా ప్రైవేటు పాఠశాలల అధిక ఫీజుల వసూళ్లు జరుగుతున్నాయి. దీనికి వ్యతిరేకంగా తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు.. ఎన్నిసార్లు ప్రభుత్వాలకు మొకరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. రకరకాల ఖర్చుల పేరుతో ప్రైవేటు స్కూళ్లు, కాలేజీలు.. విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాలు పీల్చుతున్నాయి. ఎల్కేజీ నుంచి మొదలుపెడితే.. ఉన్నత స్థాయి విద్య వరకు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఆగడాలు అన్నీ ఇన్నీ కాదు. ఈ క్రమంలోనే తెలంగాణ విద్యా శాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .. అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రీ ప్రైమరీ నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర పాలసీ రూపొందించేందుకు ఏర్పాటైన తెలంగాణ విద్యా కమిషన్ అందించిన సమగ్ర నివేదిక తర్వాత సీఎం రేవంత్ రెడ్డి.. విద్యాశాఖపై కీలక సమీక్ష నిర్వహించారు.నిబంధనలను ఉల్లంఘించి.. ప్రైవేటు పాఠశాలలు ఫీజులు వసూలు చేస్తే.. వాటి అనుమతి రద్దుతో పాటు.. అధికంగా వసూలు చేసిన ఫీజును రికవరీ చేసేలా నిబంధనలు విధించాలని సీఎం రేవంత్ రెడ్డి.. విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. ఫీజుల నియంత్రణకు సంబంధించి సలహాలను ప్రజాభిప్రాయం కోసం వెబ్?సైట్?లో ఉంచాలని పేర్కొన్నారు. హైదరాబాద్లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో విద్యా శాఖపై సంబంధిత ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు.కోర్ అర్బన్ రీజియన్?లోని ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించడంపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్స్ వంటి పెద్ద పెద్ద విద్యాలయాల్లో ఉన్న మౌలిక సదుపాయాలు.. రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో ఏర్పాటు చేయాలన్నారు.మరోవైపు.. ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల్లో బ్రేక్ఫాస్ట్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు కచ్చితంగా పాలు అందించాలని ఆదేశించారు. వాటిని విజయ డైరీ నుంచి



సేకరించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత కోసం ఆర్టిఫిషియల్ టెక్నాలజీ (ఏఐ) టెక్నాలజీని ఉపయోగించాలని పేర్కొన్నారు.కోర్ అర్బన్ రీజియన్ కాకుండా మిగిలిన నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద తెలంగాణ పబ్లిక్ స్కూల్గా తయారవుతున్న రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల ప్రభుత్వ పాఠశాల లాగే విద్యార్థులకు ట్రాన్స్పోర్టు సహా అన్ని సౌకర్యాలను కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో? విద్యార్థుల ట్రాన్స్పోర్ట్ కోసం ఎలక్ట్రికల్ బస్సులను ఏర్పాటు చేయడం పైనా అధ్యయనం చేయాలని అధికారులకు హితవు పలికారు. ఇక విద్యా శాఖపై సీఎం నిర్వహించిన ఈ సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఏయూ వీసీ ప్రొఫెసర్ కుమార్, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి పాల్గొన్నారు.అంతకుముందు రాష్ట్రంలో సమగ్ర విద్యా పాలసీ రూపకల్పన కోసం ఏర్పాటైన తెలంగాణ విద్యా కమిషన్ సీఎం రేవంత్ రెడ్డికి సమగ్ర రిపోర్ట్ ఇచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా 305 స్కూళ్లను సందర్శించి ఈ రిపోర్ట్ను తయారు చేసినట్లు కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి వెల్లడించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లతో ఏకంగా 46 సమావేశాలు నిర్వహించామని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ పెట్టాలని ప్రభుత్వానికి కమిషన్ సిఫార్సు చేసినట్లు వివరించారు.

# కోతులను తరుముతున్న గొరిల్లాలు - ఈ ఊరి సర్పంచ్ వినూత్న ప్రయత్నం

గ్రామాలలో రోజురోజుకు కోతుల బెడద ఎక్కువ అవుతుండటంతో వాటిని తరిమేయడానికి పలు ప్రయత్నాలు చేస్తున్నారు గ్రామస్థులు. ఈ క్రమంలోనే నిజామాబాద్? జిల్లా డిచ్?పల్లి మండలంలోని దేవనగర్ క్యాంపు గ్రామ సర్పంచ్? కోతుల బెడదను అరికట్టడానికి ఓ వినూత్న ప్రయత్నం చేశారు. దాంతో ఊరి గ్రామస్థులంతా ఆయనను అభినందిస్తున్నారు.ఇచ్చిన హామీ మేరకు : ఇటీవల నిర్వహించిన పంచాయతీ రాజ్? ఎన్నికల్లో దేవనగర్ క్యాంప్ గ్రామ సర్పంచ్? మహమ్మద్ యూసుఫ్ ఆ గ్రామ ప్రజలకు ఓ హామీ ఇచ్చారు. ఆయనను గెలిపిస్తే పదవిలోకి వచ్చాక ఊరిలోని కోతులను తరిమేసి, వాటి బెడదను తగ్గిస్తానని ప్రచార సమయంలో తెలిపారు. ఎన్నికల్లో గ్రామస్థులంతా యూసుఫ్?ను సర్పంచ్?గా గెలిపించారు. ఆయన పదవీలోకి రాగానే అన్నట్టుగానే కోతులను తరిమేకొట్టే పనిని మొదలుపెట్టారు. ఈ క్రమంలోనే సర్పంచ్? ఓ కొత్త ఆలోచనతో ముందుకొచ్చారు. రూ.5 వేలు వెచ్చించి రెండు గొరిల్లా డ్రెస్?లను కొనుగోలు చేసి వాటిని ఇద్దరు వ్యక్తులకు వేశాధారణ వేసి గ్రామంలో తిప్పుతున్నారు.భయపడి పారిపోతున్న కోతులు : ఆ గొరిల్లా బట్టలను ధరించిన వ్యక్తులు అచ్చం గొరిల్లాల అరుస్తూ, చేతులు తిప్పుతూ గ్రామంలోని అన్ని వీధుల్లో తిరగడం మొదలు పెట్టారు. గత 15 రోజులుగా నిత్యం ఆ బట్టలను వేసుకుని ఊర్లో తిరగటంతో అవి వారిని చూసి భయపడి పారిపోయేవి. ఈ విధంగా గ్రామంలో కోతుల బెడద తగ్గుముఖం పట్టింది. ఈ విధంగా ఆ వేశాధారణ ధరించిన యువకులకు ప్రతిరోజూ రూ.500 చెల్లిస్తున్నారు.గతంలో ప్రయత్నాలు విఫలం : గతంలో కోతులను తరిమికొట్టడానికి పాత విధానంలో సర్పంచ్ ప్రయత్నించాడు. ఒక్కో కోతికి రూ.400 చొప్పున కోతులు పట్టేవారితో ఒప్పందం చేసుకున్నారు. వాటిని పట్టుకొని దూరప్రాంతాల్లో వదిలేశారు. అయినా కొంతకాలానికి అవి మళ్లీ గ్రామంలోకి వచ్చి చేరడంతో సమస్య మొదటి కొచ్చింది. కానీ ఈసారి సర్పంచ్? చేసిన నూతన ప్రయత్నం ఫలించటంతో గ్రామస్థులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు."కోతుల వల్ల మాకు బాగా ఇబ్బంది అవుతుండేది. ఈ గొరిల్లా వేషం వేయడంతో కోతులు బాగా తక్కువయ్యాయి. వాటి బెడద తగ్గింది. అంతకు ముందు బాగా కరుస్తుండేది. ముసలివాళ్లపై దాడులు చేసేవి. ఈ వేశాధారణ వల్ల మాకు మంచి జరిగింది" – రాజవ్వ గ్రామస్థురాలుకోతులతో ఎన్నో ఇబ్బందులు: మొదట్లో కోతుల బెడద ఎక్కువగా ఉండటంతో ఎక్కడికి వెళ్లిన భయంగా ఉండేదని గ్రామస్థులు అంటున్నారు. వీటివల్ల చాలా ఇబ్బందులు పడేవారని అంటున్నారు. వీటిని తరిమేయటానికి గతంలో కొన్ని ప్రయత్నాలు చేసిన అవి విఫలమయ్యాయని అన్నారు. ఈ కోతుల బెడదను తగ్గించటానికి ఎట్టకేలకు ఈ గొరిల్లా డ్రెస్? ప్రయత్నం ఫలించిందని తెలిపారు."మొదట్లో కోతులు ఎన్నో చిత్రహింసలు పెడుతుండేవి. వాటి ఆగడాలను తట్టుకోలేక పోయాం. ఎప్పుడైతే ఈ గొరిల్లా డ్రెస్సును ఏర్పాటు చేశామో అప్పటినుంచి చాలా కోతులు గ్రామంలోకి రావటం లేదు. వాటి బెడద

# ‘సారండా’ అడవుల్లో మరో ఆపరేషన్ – మావోయిస్టు అగ్రనేతలే లక్ష్యంగా బలగాల కూంబింగ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 26:**మవోయిస్టుల ఎరివేతలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్‌ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుతం గడువు ముగుస్తున్న నేపథ్యంలో భద్రతా బలగాలు కొత్త ప్రాంతాలపై మరింత దృష్టిసారించాయి. దండకారణ్యంలోని అబూజ్‌మడ్, నేషనల్‌పార్క్, కర్రెగుట్టల వంటి తదితర ప్రాంతాల్లో విస్తృత కూంబింగ్?తో మావోయిస్టు కార్యకలాపాలను చాలా వరకు నియంత్రించిన బలగాలు ఈసారి సారండా అడవులపై గురి పెట్టారు.ఝార్ఖండ్ రాష్ట్రం పశ్చిమ సింగ్?భూమ్, సరాయికెలా రీజియన్లు, తూర్పు సింగ్?భూమ్? సరిహద్దులతో పొడవైన సాల్? వృక్షాలకు ప్రసిద్ధి చెందిన ఈ అడవులు 850 చదరపు కి.మీ.ల విస్తీర్ణంలో, 700లకుపైగా కొండలతో అచ్చం కర్రెగుట్టలను పోలి ఉంటాయి. తాజాగా మావోయిస్టు పార్టీలో క్రియాశీలంగా ఉన్న ఏకైక పొలిబ్యూర్ సభ్యుడు మిసిర్?బెస్రా అలియాస్? సునిర్?మాల్?, తెలంగాణకు చెందిన అగ్రనేత పసునూరి నరహరి అలియాస్ విశ్వనాథ్ మరి కొంతమంది కేడర్?తో కలిసి అక్కడే ఉన్నారనే పక్కా సమాచారంతో బలగాలు లోపలికి వస్తున్నట్లు తెలుస్తోంది.మావోయిస్టు అగ్రనేత మిసిర్‌బెస్రాగతంలో 15 మంది ఎన్‌కౌంటర్ : సారండా అడవుల్లో నెల రోజుల క్రితం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు పతిరాం మాంజీ అలియాస్ అనల్‌దాతో పాటు 15 మంది సభ్యులు మృతి చెందారు. ఈ క్రమంలో మిసిర్‌బెస్రా, పసునూరి



నరహరి కేడర్?లో కలిసి మరింత దట్టమైన అడవుల్లోకి వెళ్లారనే సమాచారంతో బలగాలు అడవులను చుట్టుముడుతున్నట్లు తెలుస్తోంది. కూంబింగ్?ను మరింత విస్తృతం చేసినట్లు సమాచారం.ఆపరేషన్ కేజీహెచ్–2 పేరుతో కూంబింగ్ : గత సంవత్సరంలో ఆపరేషన్ బ్లాక్? ఫారెస్ట్‌పేరిట కర్రెగుట్టలపై దాదాపు మూడు వారాలపాటు మావోయిస్టు మధ్య విస్తృతస్థాయిలో దాడులు జరిగాయి. దీన్ని నిర్వహించిన కేంద్ర బలగాలు తాజాగా ఆపరేషన్ కేజీహెచ్?–2 పేరుతో అక్కడే కూంబింగ్? చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇందులో భాగంగా కీలకనేత మావోయిస్టు కేడర్? కోసం గాలిస్తునే కర్రెగుట్టలపై గతంలో మావోయిస్టులు అమర్చిన మందుపాతర్ల వివరాలను రాబట్టడానికి ఎక్కువగా ప్రాధాన్యమిస్తున్నారు. ఇప్పటివరకు 89 ఐఈడీలను తీసివేశారు.ఎన్‌కౌంటర్‌లో 19 మంది మావోయిస్టులు మృతి : ఈ మధ్య మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్? చురుగ్గా సాగుతోంది. గత రెండు నెలల కిందట బీజాపుర్?– దంతెవాడ సరిహద్దు అడవుల్లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. డిసెంబర్? 3వ తేదీన ఇరువర్గాల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు, ముగ్గురు డీఆర్?జీ జవాన్లు మృతి చెందారు. అంటే మొత్తంగా డిసెంబర్? 3, 4 తేదీల్లో జరిగిన ఎన్?కౌంటర్?లో 19 మంది మావోయిస్టులు మృత్యువాత పడ్డారు. ఈ మేరకు ఘటనా స్థలంలో మావోయిస్టుల మృతదేహాలతో పాటు పెద్దఎత్తున ఆయుధ, పేలుడు సామగ్రిని బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.ఎన్?కౌంటర్లు, లొంగుబాట్ల కారణంగా జనజీవన స్రవంతిలోకి : మరోవైపు గతేడాదిలోనే కేంద్ర కమిటీ సభ్యులు చలపతి, బాలకృష్ణ, కట్టా రామచంద్రారెడ్డి, గణేశ్?, హిడ్మా, కడారి సత్యనారాయణరెడ్డి లాంటివారు మృతి చెందడంతో అగ్రనేతలు మల్లోజుల వేణుగోపాల్?, బండి ప్రకాశ్, చంద్రన్న? అనారోగ్యం వల్ల, ఆశన్న లొంగిపోవడంతో ఈ అడవి మార్గాన్ని వదిలి జనజీవన స్రవంతిలో కలవడం లాంటి ఘటనలతో మావోయిస్టుల పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. వీరందరికీ దాదాపు నాలుగున్నర దశాబ్దాల చరిత్ర కలిగి ఉంది.

## భారీ అగ్ని ప్రమాదం ఎగసిపడుతున్న మంటలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 26:** నగరంలోని జూబ్లీహిల్స్ రోడ్ నెం.36లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మంగళగౌరి షాపింగ్ మాల్‌లో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది.. ఘటనా స్థలికి చేరుకుని మంటలార్పుతున్నారు. మూడు ఫైర్ ఇంజన్ల సాయంతో మంటలను అదుపు చేస్తున్నారు. షాపింగ్ మాల్‌లో ఉన్న వస్త్రాలు, ఫర్నిచర్ పూర్తిగా దగ్ధమయ్యాయి.షాపింగ్ మాల్‌లో వెల్డింగ్ పనులు చేస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో షాపింగ్ మాల్‌లో నలుగురు వ్యక్తులు ఉండగా.. వారు ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డారు. ఈ అగ్ని ప్రమాదం కారణంగా జూబ్లీ హిల్స్ రోడ్ నంబర్ 36 ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.ఈ ప్రమాదంలో మొదటి నాలుగు అంతస్తులు పూర్తిగా దగ్ధమ్యయాయి. ఒక సిలిండర్ బ్లాస్ట్ కావడంతో ప్రమాద తీవ్రత మరింత పెరిగిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మొదటి మూడు అంతస్తుల్లో ఉన్న వస్త్రాలు, ఇతర సామగ్రి కాలి బూడిదయ్యాయి. ఇంక ఎవరైనా చిక్కుకుని ఉంటారనే అనుమానంతో ముందుగా అంబులెన్స్‌ను సిద్ధంగా ఉంచారు. దట్టమైన పొగలు రావడంతో లోపలికి వెళ్లేందుకు ఫైర్ సిబ్బంది కాస్త ఇబ్బంది పడ్డారు. పోలీసులతో పాటు హైడ్రా అధికారులు ఘటనా స్థలికి చేరుకున్నారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు.


## ధన్బాద్ గ్రామ సమస్యలపై జీఎం శాలెం రాజుకు వినతి



**రుద్రంపూర్, ఫిబ్రవరి 26 :** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రభావిత ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ధన్బాద్ గ్రామ పంచాయతీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిందిగా కోరుతూ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శాలెం రాజుకు ధన్బాద్ ఉప సర్పంచ్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్తులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలు కీలక సమస్యలను జీఎం దృష్టికి తీసుకెళ్లారు. పంచాయతీ పరిధిలో సులబ్ కాంప్లెక్స్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వీలైనంత త్వరగా సులబ్ కాంప్లెక్స్‌ను పునర్నిర్మించాలని కోరారు. అలాగే సింగరేణి నుండి వచ్చే కాలువలను నిరంతరం శుభ్రపరచాలన్నారు.గ్రామ ప్రజలు ముఖ్యంగా తాగునీటి కొరతతో అవస్థలు పడుతున్న నేపథ్యంలో పబ్లిక్ ట్యాప్స్ ఏర్పాటు చేయాలని, గతంలో రుద్రంపూర్, గౌతంపూర్ గ్రామ పంచాయతీలకు కేటాయించినట్లే ధన్బాద్ గ్రామ పంచాయతీకి కూడా ఆర్వో వాటర్ ప్లాంట్ మంజూరు చేయాలని కోరారు. దీంతో పంచాయతీ పరిధిలోని ప్రజలకు శుద్ధి చేసిన తాగునీరు అందుబాటులోకి వస్తుందన్నారు. అలాగే గ్రామ పంచాయతీ ఆర్చ్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ అంశాలపై జీఎం శాలెం రాజు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో శ్రీదేవి, మోతి తదితరులు ఉన్నారు.

# రిజిస్ట్రేషన్లకు కొత్త విధానం వచ్చినా ఏజెంట్లదే రాజ్యం!

**హైదరాబాద్, ఫిబ్రవరి 26:**రిజిస్ట్రేషన్ శాఖలో డాక్యుమెంట్ రైటర్ల ప్రమేయం తగ్గించి, కొను గోలు దారుడే ప్రక్రియ పూర్తి చేసుకునేలా సర్కార్ వన్ టైమ్ పాస్‌వర్డ్ విధానం అమల్లోకి తెచ్చింది. కానీ సబ్ రిజిస్ట్రార్ కార్యా లయాల్లో కొత్త విధానంపై అవగాహన కల్పిస్తూ, సలహాలిచ్చేలా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాల్సి ఉన్నా అమలుకు నోచు కోవట్లేదు. దీంతో కొనుగోలుదారులకు వచ్చిన ఓటీపీని దస్తావేజు లేఖరులకు చెప్పి వారి ద్వారానే రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిన దుస్థితి నెలకొంది.ఆచరణ లోపాలతో ప్రజలకు తప్పని తిప్పలు : రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద జరుగుతున్న అవినీతిని అరికట్టేందుకు సర్కార్ ఓ అడుగు ముందుకేసింది. కానీ ఆచరణలో లోపాలతో వినియోగదారులకు తిప్పలు తప్పట్లేదు. ఓటీపీ విధానంతో కొనుగోలుదారులు నేరుగా రిజిస్ట్రేషన్ చేయించుకునేలా ప్రభుత్వం సౌలభ్యం కల్పించింది. ఇదంతా బాగానే ఉన్నా, నల్గొండ జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఎక్కడా కనిపించట్లేదు. కాస్త చదువుకున్న వారైనా నేరుగా రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు చేస్తే పని పూర్తయ్యే పరిస్థితులు లేవు. సొంతంగా వెళ్తే ఫలానా దస్త్రాలు లేవు, అవి కావాలి, ఇవి కావాలి అంటూ అధికారులు కొర్రీలు పెట్టడం సాధారణమైంది. దస్తావేజు లేఖరులు, వారి ఏజెంట్లు, దళారులు అడిగిన కాసులు ముట్టచెబితేనే ఫైలు ముందుకు కదులుతోంది. తప్పనిసరి పరిస్థితుల్లో మధ్యవర్తులను ఆశ్రయించి స్థిరాస్తులను రిజిస్ట్రేషన్



చేయించుకోవాల్సి వస్తోంది.రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇలా : రిజిస్ట్రేషన్ కోసం ముందుగా ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలి. ఇందులో కొనుగోలుదారు, అమ్మకందారు వివరాలు, భూమి వివరాలు పొందుపరచాలి. తర్వాత ఆ దస్తావేజులు సబ్ రిజిస్ట్రార్ వద్ద పరిశీలన, కంప్యూటరీకరణ, చెక్ లిస్టు ప్రక్రియకు వెళ్తాయి. మళ్లీ సబ్ రిజిస్ట్రార్ వద్దకు రాగానే ఆయన తన వేలిముద్ర ద్వారా లాగిన్ చేసి, రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభిస్తారు. ఫొటోలు దిగడం, వేలిముద్రలు వేయడం వంటి పనులు కూడా పూర్తి చేయాల్సి ఉంటుంది. వీటన్నిటిపై సరిగ్గా అవగాహన కల్పించే వాళ్లు లేకపోవడంతో చాలా మంది ప్రైవేటుగా రైటర్ల వద్దకు వెళ్లి, అక్కడే డాక్యుమెంటేషన్ చేయిస్తున్నారు. వారు అన్నీ కలిపి ప్రభుత్వ రుసుముల కంటే అదనంగా బాదుతున్నారని స్థానికులు చెబుతున్నారు.అవగాహన కల్పిస్తే మేలు : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఓటీపీ విధానంతో ఆన్‌లైన్‌లో దస్తావేజులను ఉపయోగించుకునే వారు చాలా తక్కువ మంది ఉన్నారు. చివరకు తమ దస్తావేజు సరిగా ఉండాలంటే ప్రైవేటు రైటర్ల వద్దకే వెళ్లాలని సబ్ రిజిస్ట్రార్ సిబ్బందే పంపిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. కార్యాలయ వేళలు ముగిసిన తర్వాత డాక్యుమెంట్‌కు ఇంత అని పంపకాలు చేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ఓటీపీ విధానంపై అవగాహన కల్పించాలని కోరుతున్నారు.గతంలో సబ్?రిజిస్ట్రార్? కార్యాలయాల్లో మధ్యలో ఉండే ఏజెంట్లు, రిజిస్ట్రార్? మధ్య ఒప్పందం కుదిరి ఒక ఫైల్?కు ఇంత రుసుము చెల్లించాలని కస్టమర్?పై వేసే పరిస్థితి ఉండేది. పాత పద్ధతి స్థానంలో ఓటీపీ విధానం తీసుకొచ్చి, ఫైల్? సబ్?మిట్ చేసి ఓటీపీ నంబర్ ఎంటర్ చేస్తే రిజిస్ట్రేషన్ అయిపోతుంది. కానీ ఇప్పుడున్న టెక్నాలజీపై చాలా మందికి పరిస్థతి. రూ.3–6 వేలు చెల్లించుకోవాల్సిన పరిస్థితి వస్తుంది”– సలీం, స్థానికుడుదళారులను ఆశ్రయించొద్దు : రిజిస్ట్రేషన్ ఇతర సేవల కోసం లేఖరులు, ఏజెంట్లు, దళారులను సంప్రదించాల్సిన అవసరం లేదని నల్గొండ ఇంఛార్జ్ సబ్ రిజిస్ట్రార్ వెంకట్ రెడ్డి తెలిపారు. కార్యాలయానికి వచ్చి సందేహాలు అడిగితే పూర్తి సమాచారం అందించేలా సిబ్బంది అందుబాటులో ఉన్నారని అంటున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఓటీపీ విధానం అవగాహన కల్పిస్తే అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా సేవలందుతాయని వినియోగదారులు కోరుతున్నారు.

# ఖర్గేని కలిసిన జగ్గారెడ్డి అసలు విషయమిదే.

**ఢిల్లీ, ఫిబ్రవరి 26 :** ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి (గురువారం) ఢిల్లీలో కలిశారు. ఖర్గేతో ఆయన పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో ఖాళీ కానున్న రెండు రాజ్యసభ స్థానాలపై సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కూడా ఈ విషయంపై మాట్లాడానని, వి. హనుమంతరావు, జెట్టి కుసుమ కుమార్‌లకి రాజ్యసభ ఇవ్వాలని కోరానని అన్నారు.ఇదే విషయంపై రాహుల్ గాంధీని, మల్లికార్జున్ ఖర్గేని కలవడానికి ఢిల్లీకి వచ్చానని తెలిపారు. రాహుల్ గాంధీ ముందస్తు షెడ్యూల్ కారణంగా ఆయన బిజీగా ఉన్నారని చెప్పుకొచ్చారు. వి. హనుమంతరావు. జెట్టి కుసుమ కుమార్‌లకు రాజ్యసభ అవకాశాలపై ఆలోచన చేయాలని కోరానని తెలిపారు. జెట్టి కుసుమ కుమార్.. యూత్ కాంగ్రెస్ లీడర్‌గా, స్టూడెంట్ లీడర్‌గా.. కమ్మ సామాజిక వర్గం నుంచి ఉన్నారని ప్రస్తావించారు.



జెట్టి కుసుమ కుమార్ ఫ్యామిలీ ఫ్రీడమ్ ఫైటర్స్ అని, వాళ్ల కుటుంబం నుంచి అంతా కాంగ్రెస్‌లోనే ఉన్నారని గుర్తుచేశా రు.హనుమంతరావు తెలంగాణలో అనేక మంది ముఖ్యమంత్రులతో పని చేశారని వెల్లడించారు. మూడు సార్లు రాజ్యసభ ఎంపీగా పని చేశారని చెప్పుకొచ్చారు. ఆయనకు రాజీవ్ గాంధీ , సోనియాగాంధీ అవకాశాలు ఇచ్చారని తెలిపారు. వి.హనువ ంతరావు చురుకైన వ్యక్తి అని, ఆయనకు మరోసారి రాజ్యసభకు అవకాశం ఇవ్వాలని ఖర్గేను కోరానని అన్నారు. కమిటీలో చర్చిస్తామని ఖర్గే హామీ ఇచ్చారని తెలిపారు. రాహుల్ గాంధీ నిర్ణయం మేరకు ముందుకు వెళ్తామని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## ముందస్తు జాగ్రత్తలతో ప్రమాదాల నివారణ : ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్



**ఆత్మకూరు.ఎస్, ఫిబ్రవరి 26 :** ముందస్తు జాగ్రత్తలు పాటించడంతోనే రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చు అని ఆత్మకూరు.ఎస్ ఎస్ఐ బి.శ్రీకాంత్ గౌడ్ అన్నారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతలో భాగంగా గురువారం మండల వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రోడ్డు నియమాల పట్ల ప్రజలకు సూచనలు చేశారు. అధిక వేగం, మద్యం మత్తులో, తప్పుడు మార్గంలో వాహనాలు నడపవద్దన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు తప్పక హెల్మెట్ ధరించాలన్నారు. వాహన పరిమితికి మించి ప్రయాణికులను, వస్తువులను రవాణా చేయకూడదని, రహదారులపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపరాదరని ఎస్ఐ పేర్కొన్నారు.

# మార్చి 1 నుంచి కొత్త వాహనాలపై ‘భద్రత పన్ను’

**హైదరాబాద్, ఫిబ్రవరి 26:** తెలంగాణలో కొత్తగా వాహనాలు కొనుగోలు చేయాలనుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం షాకింగ్ నిర్ణయం తీసుకుంది. మార్చి 1 నుంచి రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ అయ్యే అన్ని కొత్త వాహనాలపై ‘రహదారి భద్రత పన్ను’ విధిస్తూ రవాణా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి, భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ కొత్త పన్ను కారణంగా ద్విచక్ర వాహనాలు, కార్లు మరియు ఇతర భారీ వాహనాల ధరలు పెరగనున్నాయి.జీఎస్టీ ఉపశమనం తర్వాత మళ్లీ భారమేనా? కేంద్ర ప్రభుత్వం గతేడాది సెప్టెంబర్‌లో చేపట్టిన జీఎస్టీ సంస్కరణల వల్ల వాహనాలపై పన్ను 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గింది. దీనివల్ల వాహనాల ధరలు గణనీయంగా తగ్గి, విక్రయాలు జోరందుకున్నాయి. అయితే, ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం విధిస్తున్న ఈ భద్రత పన్ను వినియోగదారులపై అదనపు భారాన్ని మోపనుంది. ఈ కొత్త పన్ను ద్వారా రాష్ట్ర ఖజానాకు సుమారు రూ. 270 కోట్ల అదనపు ఆదాయం వస్తుందని




ప్రభుత్వం అంచనా వేస్తోంది.ఎవరెవరు ఎంత పన్ను చెల్లించాలి కొత్త నిబంధనల ప్రకారం, వాహనాల రకాన్ని బట్టి పన్ను మొత్తాన్ని ప్రభుత్వం ఖరారు చేసింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి:ద్విచక్ర వాహనాలు అన్ని రకాల బైకులు, స్కూటర్లపై రూ. 2,000 పన్ను విధించారు.తేలికపాటి వాహనాలు : వ్యక్తిగత కార్లు మరియు ఇతర చిన్న వాహనాలు ఈ పరిధిలోకి వస్తాయి. వీటిపై రూ. 5,000 అదనపు పన్ను పడుతుంది.ఇతర వాహనాలు: 4 నుంచి 7 సీట్ల సామర్థ్యం ఉన్న ప్యాసింజర్ ఆటోలు, బస్సులు మరియు ఇతర భారీ వాహనాలపై రూ. 10,000 వరకు పన్ను వసూలు చేయనున్నారు.ఈ పన్నును వాహన రిజిస్ట్రేషన్ సమయంలోనే రవాణా శాఖకు చెల్లించాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు.ప్రభుత్వ వాదన ఏంటి?రాష్ట్రంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, రహదారుల భద్రతను మెరుగుపరిచేందుకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయడమే ఈ పన్ను ఉద్దేశమని రవాణా శాఖ వెల్లడించింది. ఈ నిధులను ప్రమాదాల నివారణ చర్యలు, ట్రాఫిక్ సిగ్నల్స్ ఆధునీకరణ మరియు అవగాహన కార్యక్రమాల కోసం వినియోగించనున్నారు. అయితే, సామాన్యులు మాత్రం జీఎస్టీ తగ్గింపుతో వచ్చిన ఊరటను ఈ కొత్త పన్ను తుడిచిపెట్టేస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదాలు విధి రాత కాదు.. నిర్లక్ష్య ఫలితమే

**నర్సాపూర్ :** రోడ్డు ప్రమాదాలు( విధి రాత కాదని, నిర్లక్ష్య ఫలితమేనని జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాస్ రావు) వెల్లడించారు. గురువారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీఆర్ ఐటీ కళాశాలలో పోలీస్ ఆధ్వర్యంలో అరైవ్– అలైవ్ వగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రోడ్డు భద్రతకు బ్రాండ్ అంబాసిడర్ కావాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా



ఎవరి ప్రాణాలు కోల్పోకుండా సురక్షితంగా గమ్యం చేరడమే లక్ష్యంగా నూతన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వెల్లడించారు. భారతదేశంలో ప్రతిరోజు సగటున సుమారు 450 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని, గత సంవత్సరం దేశవ్యాప్తంగా 1.6 లక్షల మంది మృతి చెందారని, సుమారు 3 లక్షల మంది గాయపడ్డారని తెలిపారు.మెదక్ జిల్లాలో గత సంవత్సరం 287 మంది మృతి చెందగా 631 మంది గాయపడ్డారని గుర్తుచేశారు. ఇవి కేవలం గణాంకాలు మాత్రమేనని ప్రతి ప్రమాదం వెనుక ఒక కుటుంబం కన్నీరు ఉందని ఆవేధన వ్యక్తం చేశారు.

## AI విప్లవంతో యువత భవితపై ఆందోళన మోడీ ప్రభుత్వ విధానాలతోనే ఈ ముప్పు

**హైదరాబాద్:** ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కృత్రిమ మేధస్సు ప్రభావం శరవేగంగా విస్తరిస్తున్న సమయంలో భారతదేశంలోని వంటి ప్రముఖ ఐటీ సంస్థల్లో కలవరం మొదలైందని.. ఈ పరిణామాలు దేశ యువత భవిష్యత్తు, ఉద్యోగ భద్రతపై తీవ్రమైన ఆందోళనలను కలిగిస్తున్నాయని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖా బోయలపల్లి తెలిపారు. మీడియా ప్రకటనలో ఆమె.. గత రెండు దశాబ్దాలుగా భారత ఐటీ రంగం దేశ ఆర్థికాభివృద్ధికి వెన్నెముకగా నిలిచిందని పేర్కొన్నారు. లక్షలాది యువతకు స్థిరమైన, గౌరవప్రదమైన



ఉద్యోగాలను అందిస్తూ, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రతను కల్పించిందని ఆమె చెప్పారు. ప్రపంచంలోని అతిపెద్ద టెక్నాలజీ సంస్థలు భారతీయుల ప్రతిభపై ఆధారపడి పనిచేశాయని, దీనివల్ల భారతదేశం “గ్లోబల్ టాలెంట్ హబ్”గా ఎదిగిందని రేఖ గుర్తు చేశారు. అయితే, ప్రస్తుతం ా× ఆధారిత ఆటోమేషన్ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ఉద్యోగ అవకాశాలు తగ్గిపోవడం, కొత్త నియామకాలు మందగించడం, ముఖ్యంగా ఫ్రెషర్స్‌కు అవకాశాలు తగ్గిపోవడం వంటి పరిస్థితులు యువతలో అన్నారు.విధానపరమైన లోపంఒకప్పుడు ప్రపంచం

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com